# పెళ్ళిచూపులు

— దూపాటి సంపత్కుమారాచార్య

(ఇందులో ఏవో నిజం వుందని అను కునేవాళ్ళూ! మీ రనుకోటం నిజంగానీ మీ రనుకున్న నిజం లేదు. ఏమన్నా వుంటే హాస్యమే.)

సిబాంచను! కాళ్ళకు మ్రొక్కుతా! ఎనక టయ్యా! మనం గిడికి రాబట్టి గెన్నోసారి అంది పోచమ్మ. "రేజుకూరి ముండావాళ్ళం యీ పని ఒగ్గెత్తాం!? రెండుతక్కువ యిరవై సార్లు వచ్చాం." అన్నాడు శ్రీకాకుళం ఎంకటి అప్పల నర్సయ్య.

"ఎబ్బెట్టా! పజ్యేన్మిది సార్లు వచ్చి న్నారు! సాయంత్రం మీకూ ఊషింగేనా?" అన్నాడు నెల్లూరి నికిలాండపతి పప్పు రుబ్బుతూ పట్టిన చెమట రోట్లోకిద్దైరెక్టుగా చిమ్ముతూ.

"గిన్నిసార్లు రాబట్టినా పోరికి లగ్గం గాకపోయె! దొరగారి కదే గుబులు! గిట్టా రావటం, దొరేమో, కిరాయికి యెండి గ్లాసులుగిట్టా తెప్పించడం, వాళ్ళేమో పోరిని చూసి పోబడటం!"

"గవర్రాజుగారి అదృష్టం!" అన్నాడు అప్పల నర్సయ్య.

అసలు సంగతేమిటంటే గవర్రాజుగారి అమ్మాయి మాణిక్యమ్మకు యిప్పటికి పద్దెన్మిది సార్లు పెళ్ళి చూపులకు రావటం. తిరిగి వెళ్ళాక వుత్తరం రాస్తామనటం (మరి ఆ తిరిగి వెళ్ళటం సురక్షితంగా లేదో ఏమో ఉత్తరం మాత్రం వచ్చేదికాదు!) గవర్రాజుగారేం పెద్ద శ్రీమంతుడేం కాదు. ఉన్నంతలో ఒక్క కూతురుకు ఏదన్నా సంబంధం చూసి చేసేయ్యాలని. వచ్చిన పెళ్ళిచూపుల వాళ్ళకి తానేదో పెద్ద శ్రీమంతుడని అనుకోవాలని' తెగ తాపత్రయపడ్డాడు. అందుకే రోజు కూలీకి ఇద్దరు నౌకర్లనీ (చెరో లింగాన్ని) వంటవాణ్ణి (కొండొకచో స్త్రీ లింగమూ, అదీ కాని రకాల్ను) నియమించేసి అయినంతలో వచ్చినవాళ్ళకు మర్యాద చేస్తాడు. అంతా బాగానే వుంటుంది. తీరా పెళ్ళి (కాబోయే) కూతురును ప్రదర్శింప జేయటంతోటే వచ్చినవాళ్ళు సినిమాల్లో జాతీయగీతం దగ్గరకు వచ్చేప్పటికే జారుకో బోయే జనంలాగా, మ్యునిసిపల్ ఎన్నికలల్లో అభ్యర్థిగారి ట్యాక్సీలో పోలింగ్ బూత్ దాకాపోయి, అక్కడ యింకోళ్ళకి ఓటిచ్చి న్నట్లు అందరూ తప్పించుకోటంతో మళ్ళీ మాణిక్యమ్మ పెళ్ళి పెళ్ళి చూపుల్దాకా వచ్చేసేది. మళ్ళీ మొదలే! ఈ దఫా గవర్రాజుగారు ఆంధ్రప్రదేశ్‌లో (ఉర్దూ ఉచ్చరణ ప్రకారం అందరా పరదేశ్) సమైక్యత సాధించటానికా అన్నట్లు ఓ శ్రీకాకుళం నుంచి వచ్చిన సేవకుణ్ణీ, తెలంగాణానుంచి వచ్చిన సేవికనూ, నెల్లూరునుంచి వచ్చిన వంటవాణ్ణీ పెట్టి తాను పశ్చిమ గోదావరి వాడవటం వల్ల తూర్పుగోదావరి నుంచి వచ్చే ఒక సంబంధాన్ని యీ పద్దెనిమిదో సారన్నా స్థిరం చేయమని అన్నవరం సత్యనారాయణ స్వామికీ, తిరుపతి వేంకటేశ్వర్లుకూ ముడుపు కట్టుకున్నాడు! (అయితే యీ దేవుళ్ళ వాళ్ళమీద నమ్మకం కుదిరే దాకా సహాయాలు చేసి మంత్రి పదవి దొరికాక తన జిల్లా ఓటర్లకేమీ సహాయం చేయనట్లు వాళ్ళు మాట్లాడకుండా వూరుకున్నారట!)

అమలాపురం దగ్గిర అంబాజీపేటలో నుండి ఒక పెళ్ళికుమారుడు ఉన్నట్లు గవర్రాజుగారి బామ్మర్ది దేవర్లాజు కబురు తెచ్చాడు. పోస్టు కార్డులాగా (టెలిగ్రాంలు పోస్టుకార్డుకన్నా ముందందితే తెలుగు సినిమా చూసినంత వొట్టు అన్నారు ఓ ఓడిపోయిన, మాజీ మంత్రిగారు.) పరిగెత్తి సదరు దేవర్లాజును పెండ్లిచూపులకు గాను తన వియ్యకుణ్ణి వీరవరహామూర్తి గార్ని కుమారుడితో సహా రమ్మని తాను ఛార్జీలు యిచ్చి వచ్చాడు.

గవర్రాజుగారి భార్య శాంత ధనమ్మ పూర్వజన్మనుంచి శాంతంగా వుండటాన్ని వదిలేసింది. ఆమె నోటికీ, తిట్లకూ. హడలిపోయి, బ్రహ్మ ఆమెను వరసగా ఏడు జన్మలవరకూ ఆడదాన్నిగా పుట్టిస్తే జానపద సినిమాల్లోలాగా ఆమెను గెలిచే మగవాడుండడు అని తీర్మానం చేశాక ధనమ్మ జన్మించిదట. మళ్ళా ఆమెకు తగ్గ మగడు కోసం వెదుక్కుంటారని, గవర్రాజుగారి మొగాన్ని ధనమ్మకు మొగుడుగా రాసిపారేశారట! మళ్ళీ ఎక్కడ ఆత్మహత్యలాంటివి చేసికొని *అర్థంతరంగా* వచ్చిపోతాడో అని నూరేళ్ళాయుస్సు గ్యారంటీ పత్రంతో సహా రాసి పారేశాడట. దాంతో గవర్రాజుగారి పౌరుషం (మగతనమే!) ధనమ్మ కాపురానికి వచ్చిన నెలరోజుల్లో హైద్రాబాదులో రేషనుకూడు తిన్నవాడికిమల్లే హరించుకుపోయిందిట ఇక మీసాలుంచటం అనవసరం అని గవర్రాజుగారు ఓ శుభోదయాన్నే తీయించి పారేశారట.

సరే మధ్యలో గవర్రాజోపాఖ్యానం ఎందుకూ? పెళ్ళిచూపుల్లో సరే! అంబాజీపేటనుండి వీరరామమూర్తి అయన భార్య ఆదెమ్మా కుమారుడు లామాలావూ! (అయన ఉచ్చరణే అది.) పెండ్లి చూపులకి బయలుదేరారు. లామాలావుకి ఈ జన్మలో పెళ్ళి కాదని ఓ జ్యోతిష పండితుడన్నాడట. అయన మాట అబద్ధం చేయాలని ఆదెమ్మ ఉద్దేశ్యం. పైన ఆదెమ్మకు తన

(మిగతా 16వ పేజీలో)

ఈరోజే మా పొదుపు
కొనుగోలు స్కీములోచేరి
లాభంపొందండి!

ఆల్ ట్రాన్సిస్టర్ 3 బ్యాండ్స్
సెమీపోర్టబుల్ హేండిల్ మరియు
టెలిస్కోపిక్ ఏరియల్‌తో సహా
గ్యారంటెడ్ బెస్ట్ రిసెప్షన్
రూ. 12-50 మాత్రమే:

వివరములకు:
ఫోనోరమ సర్వీసెస్
జాంబాగ్. హైదరాబాదు.

(10 వ పేజీ తరువాయి)

అత్తగారు తనమీద చలాయించినట్లు అధికారం చేసేందుకు ఎలాగూ ఓ కోడలుపిల్ల కావాలిగదా! అని తహతహ!

గవర్రాజుగారు యీ సంబంధం ఎలాగూ తప్పిపోకుండా వెయ్యి దేవుళ్ళకి మొక్కుకున్నారు. భార్య శాంత ధనమ్మ దగ్గరికి పోయి, "ధనం! ఇవాళే వాళ్లు వచ్చేరోజు కాసేపు యీరోజు ఒక్కరోజూ కాస్త శాంతంగా వుండే?" అని బ్రతిమిలాడారు. పెళ్లిల్లులా అలంకరించారు. అది గవర్రాజు గారి సొంత కొంపే నంటారు కొందరు. ఆ యింటి యజమాని గవర్రాజు దగ్గర అద్దె వసూలు చేయలేక తిరిగి తిరిగి హార్టు ఫెయిలయ్యి చచ్చిపోయాడట. ఆయన ఆస్తి నంతా వారసుడొకడుంటే ఆయన దగ్గర యీ యింటి బాపతు లెక్కంలేక, (అసలు వున్నవాటికే దిక్కులేక) వదిలేశారని-యిలాంటి ఉప కథలు చాలా వున్నై. అవి అన్నీ చెబితే యీ అసలుకథ అడుగంటి పోతుంది మరి.

"అంబాజీపేట నుండి పెళ్లిచూపులకు వాళ్లు వచ్చేశారు-ఉసేవ్! ధనం! అన్నాడు గవర్రాజు యింటిముందాగిన జట్కా చూసి "అయితే యింకేం! ఎదురుగుండా పోండి!" అంది మెటికలు విరుస్తూ;

ముందుగదిలో అందరూ కూర్చున్నారు. ఆదెమ్మకోసారి యిల్లంతా తిరిగి రావాలని పించింది. పోచమ్మ లోపల్నించి వస్తూనే అయ్యోరు! అమ్మగారు బులాయిస్తుంద్రు" అంది. గవర్రాజు లోపలికి పోయ్యాడు.

"ఒలేయి, డాడ్డా! ఇంకెంత చేపు? అమ్మాయిని చూద్దాంలా" అన్నాడు లామాలావు.

"ఒరేయి దున్నపోతూ! కాస్త యిప్పుడన్నా జాగ్రత్తగా ఏడ్వరా! నీ సంగతి పిల్లకి తెల్సిందా! యీ సంబంధం సున్నేరోయ్" విసుక్కున్నాడు వీరవరాహం. ఆదెమ్మ కనుగ్రుడ్లు ముందుకల్లా తెచ్చేసి ఏమో అనబోయింది.

కాఫీలు త్రాగారు, ఎనకటయ్య పిల్లగాణ్ణి చూస్తూనే.

"కుర్రాడో, శాన మంచిగుండాడు! గుంట అందానికి తగినట్లు" అనుకున్నాడు. పెళ్లిచూపులికోసం ప్రత్యేకంగా అమర్చిన గదిలోకి ఆదెమ్మ, కాబోయే పెళ్లికొడుకు లామాలావు, ఆయనతండ్రి వరహం ప్రవేశించారు.

(ఇప్పుడసలుకథ ప్రారంభం:- కోప్పడకండి. మరీ కొన్ని సినిమాలల్లో టైటిల్సు కొంత కథ చూపించాక చూపించటంలేదూ! ముందే చూపిస్తే ఎవరూ ఆ సినిమా చూడరని భయంతోనో! ఏమో)

గదిలో ఓ తివాసీ పరిచారు. ఓ ప్రక్క లడ్డూలు, కారప్పూసావున్న పెద్ద వెండి పళ్లెం, దాని ప్రక్కనే ఆరటిపళ్ళు అత్తరం వున్న యింకో పళ్లెం. కాసిని వక్కలూ మరి కాసిన కవటాకులు (లేత తమలపాకులు) న్న పళ్లెమూ పెట్టారు. చెడుగుడు కోర్టులో గీతగీసినట్లు (మధ్యకి) సగం యివతల పిల్లవాడి తాలూకూ. సగం పిల్లవైపువాళ్లూ కూర్చున్నారు. లామాలావు తొడుక్కున్న టైటుపాంటు కుట్లు ఫటాఫటా తెగటం ప్రారంభించాయి. సలిపోడిలాగూ యిచ్చాడు చాకలెధవ" అన్నాడు లామాలావు

"మాచేత్తో పొడుస్తాను! చెవలాయి వెధవా! నోరెత్తకు అడిగించానికే జవాబు చెప్పు" అంది ఆదెమ్మ.

అగరొత్తులు గుమగుమ లాడుతున్నాయి. ధనమ్మ మాణిక్యమ్మను గదిలోకితెచ్చింది. ఆహా! మాణిక్యమ్మను వర్ణించకుండా ముందుకు పోవటం యీ రచయితగా (రి)డికి చేతగావి పని! అయినా! యిప్పుడు పాత పద్ధతిలో స్త్రీలను వర్ణించటం మానేశారు. అందుకే ఒక్క ముఖం (ప్లీజ్! అంతే చాలు వర్ణించటానికి) వర్ణిస్తాను మాణిక్యమ్మ తల గుండుండె ఆకారంలో వుంటుంది. ఇసక పర్రలో తాటిచెట్లు మొలచినట్లు అక్క డక్కడ ఆ నెత్తిమీద వెంట్రుకలు మేం చచ్చినా నల్లగా వుండం అని తెల్ల బడ్డాయి. (అది బాల నెరుపుట!) ఆమెనుదురు విషమ బాహు త్రిభుజం. దాని క్రింద వున్న కళ్ళు మరీ పద్ఫదళ నేత్రాలు పాడు గావు, పోనీ భయపడ్డ (తెలుగు) లేడి కన్నులూ కావు. సరే ఆ ముక్కు సంపెంగ పూవూ చట్టు బండలూకాదు. స్టెయిన్ లెస్ స్టీలు చెయ్యిలాగా వుండే గరిట! ఆమె ముక్కు మాత్రం కావల్సినంత విశాలంగా కళ్ళనుంచి కారే నీళ్ళ మీద ఓవర్ బ్రిడ్జ్ గట్టినట్లుంది. ఆమె చెవులు శ్రీకారాల్లాగా లేవు. వాటిఆకారమే వికారం.

ఆమెను చూడంగానే లామాలావు నోరూరిందో లేదో నాకు తెలీదు కాని అప్రక్కనున్న లడ్డూల పళ్ళెం చూడగానే లామారావుకు నోరూరింది. కాస్త కాస్తగా ఆ పళ్లెం వైపు జరగటం ప్రారంభించాడు. ఆదెమ్మ మాత్రం చేతి కందినన్ని వక్కలు గుప్పిట్లో తీసి నోట్లోకి సరఫరా చేస్సింది. ధనమ్మ మాత్రం రామారావు కేసి


చుక్కాని

స్వాతంత్ర్య దిన ప్రత్యేక సంచిక

భారత స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికగా ఆగస్టు 15 నాటి చుక్కాని ఎక్కువ పేజీలతో సర్వాంగసుందరంగా వెలువడ తుందని తెలుపుటకు సంతసించుచున్నాము. రచయితలు, పారిశ్రామికులు తమతమ రచనలు, ప్రకటనలు పంపి మా ప్రయత్నాన్ని విజయవంతం చేయ గోరుతున్నాము

మేనేజరు
చుక్కాని

చూసింది. రామారావు ఆకారం చాలా బాగుంది. ఓ పెద్ద బోర్లించిన బిందెమీద చిన్న చెంబులాగా వున్న తల, ఆ పొట్టా కాళ్లూ చేతులూ.

ధనమ్మకు తెలియని యింకో అందం రామారావులో వుంది. అది అతని నాలుక! అది సుమారు రెండున్నర అంగుళాల మందంలో వుంటుంది. దానికి నిలకడ వుండదు. ఏనుగు తొండంలాగా మలుపులు తిరుగుతూ వుంటుంది. ఒక్కో అక్షరాన్ని పలుకవలసి వచ్చినప్పుడది పడే బాధ అంతింతా కాదు. అయితే స్వర శాస్త్రం అంతా ఆ నాలుకకు తెలుసు. అందుకని అది "ఛందో పరిష్వంగం" వదిలిన కవిత్వం లాగా అంగిటికి తగలడానికి బదులు పెదవులకీ, దవడలకు తగలాల్సినప్పుడు అంగిలికి తగుల్తూంటుంది. దానివల్ల రామారావు ఉచ్చారణే మారిపోయింది.

"ఉశేయ! దాద్దా! ఇంతక్కీ పెళ్ళి కూటు యెవలూ? ఆ డిళబడ్డ ఆమేనా! కూల్చుండే! అదా?" అన్నాడు.

ఆమె నీక్కాటోయే అత్తగారురా! వాక్కు – అనవసరంగా "కసిగాడు నాన్న ఈలోగా వూరికీవుండటం ఎందుకని ఎవళ్లూ చూడకుండా చూసి ఓ లడ్డూ నోట్లోకి పంపి దాని కచబిచ నమిలి మ్రింగాడు. ఇంత వరకూ బాగానేవుంది. కాని అతనిగొంతు నాళం అఘన పదార్థపు ముద్దలు లోపలికి పంపడానికి ఏమిత్రం ఒప్పుకోలేమ. దాంతో అటు "గుండె – గొంతుకలో కొట్లాడుతాది" లాగా, "టుడు అర్ నాట్ టుడు దట్ యీజ్ ది క్వశ్చన్!" లాగా అది లోపలికి పోకపోగా రామారావుకు గుటక పడనిస్థితి వచ్చింది. ఎలా?

ఈలోగా ఆదెమ్మ తనకు కాబోయే కోడలును ప్రశ్నించింది. ఇంటర్వ్యూలో బాగా "నీపేరిమి టమ్మాయ్!"

"మాణిక్యాంబ" ఓహో! ఎంత సుందరమైన అను నాసికోచ్చారణ అనుకున్నాడు రామారావు "ఏంచదివావు".

ఆడవాళ్ళ కెందుకమ్మా ముండా చదవులు? ఊళ్ళేలాలా ఉద్యోగాలు చేయాలా అని చదివించలేదు. అంది ధనమ్మ మూడో తరగతి నాలుగేళ్లు తప్పిందన్న సంగతి చెప్పటం యిష్టం లేకా:

"ఏమన్నా పాటలు వచ్చా!"

"మలేమోనే! ఉప్పు కప్పురంబులాంటి పద్దేలొచ్చు! చేతిలో యెన్నముద్ద కూడా వొచ్చు!"

గవర్రాజు వంక ధనమ్మ చురా చురా చూసింది. "అబ్బాయితో మాట్లాడకుండా ఏమిటీ? మీరు చేస్తున్న పనీ?"

గవర్రాజుకు ఇంత మందిలో అన్పించుకోటంతో అతనికి కొంచెం (ఎందు కంటే ఉన్నదే కొంచెం) పౌరుషం వచ్చింది.

"ఏమ్! అబ్మాయ్! నీపేరు?"

నా పేలు లామాలావు! నీ పేలో.

"ఏం చదివావ్?"

మలే! పట్టుఫాలంలో లెండేళ్ళు తప్పితే మానాన్న మాన్పించేశాడు ... కాదులా! నాన్నా!

అదేమిటండీ! మీ అబ్బాయి మిమ్మల్ని "ఏరా" అంటాడేం అన్నాడు గవర్రాజు.

ఏదో చిన్నప్పటినుంచి చనువు! ఒక్కడే కొడుకన్దండీ! అంచేత!

మాణిక్యమ్మా యీలోగా అరిటి పళ్ళ అత్తాంలోని గుజ్జు తినేసి తర్వాత తొక్కలు తినాలా వద్దా అని అనుమానంలో పడింది.

అబ్బాయి యేంచేస్తుంటాడు?

"దేడా? బోంచేత్తా. మా డాయిడమ్మెమో గుల్లాలకు పల్లుటోము అంతుంది.

ఐపోయాయి పెళ్ళి చూపులు.

"ఓ నూటిలా! ఏడ్వండి! నిన్నే!"అంది ధనమ్మ – గవర్రాజు మేకలాగా లోపలికి


ఉల్లాసమును కలిగించునది
అత్యంత సువాసన గల
తాజా మరియు
పరిమళ మైనది.
బాలాజీ కాఫీ
తయారు చేయువారు
మలకపేట ఆంధ్రకాలనీ
హైదరాబాద్–36


## ప్రకటన

మ॥ రా॥ శ్రీ నర్సీపట్నం డి॥
మునసబు వారి కోర్టులో

E. P. 245/67 O. S. 149/66
DHR పోలిరెడ్డి అప్పల నాయుడు.
JDR నరవ అప్పస్వామి వగైయిరా.

1వ JDR వలన Decree holder కు రావలసిన డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తము యీ దిగువ ఆస్తులు పై కోర్టువారి ఎదుట తే 12–9–68 దీని వేలం వేయబడును. వలయువారు పాల్గొన వచ్చును.

యితర వివరములు DHR అడ్వకేటు గారి వద్ద లభ్యమగును.

### షెడ్యూలు

విశాఖ పట్నం డి॥ నర్సీపట్నం సబు డి॥ కొమిర గ్రామం తాలూకూ,

1. S. No. 173/2, య 1–35 ట్లులో య 1–10 ట్లు హె॥ 0.445లు మెట్ట భూమి.
2. S. No. 173/10, య 3–10ట్లు లో య 2–64 ట్లు హె॥ ఓ. 1–068 ట్లు మెట్ట భూమి.
3. S. No. 184/13, య 0 22 ట్లు. హె 0–089 ట్లు పూరా కేతు.

వి. వి. మల్లికార్జునరావు
DHR అడ్వకేటు

నర్సీపట్నం
తేదీ 26–7–68


Supplies of forms and reges-
ters to School and Colle-
ges, financial Statements
for Audit purpose

*Available at .*

**The Orient Publishing Company.**
Guntur.
**Ramana Traders,**
15–8–457, Feelkhana,
*HYDERABAD–12.*

పోయాడు.

"ఆ వెధవ సంబంధం వచ్చినా చేసు గోవద్దు మనం!"

ఏం — ఎందుకూ? కాస్త నెమ్మదిగా మాట్లాడవే! ఎవరైనా నవ్వుతారు వింటే

"పళ్లు రాలగొడ్తాను. ఇదేపనా! వెధవలికి వినటం — నా కేమీ ఆ పిల్లవాడు నచ్చలేదు మరి!

"నీకు నచ్చటం ఎందుకే! అమ్మాయికి నచ్చాలిగాని!" అమాయకంగా చూశాడు గవర్రాజు.

"అవేం! పనికిరావు. అత్తకు అల్లుడూ బావనోళ్ళకి వస్సాశా" అన్నారు. ఊరికేనా అన్నారా అాట!

"పోనీలే! మనమ్మాయికింకో సంబంధం దొరకద్దూ! ఏదో యింత కట్నంయిచ్చి అయిందనిపిద్దాం!"

"పెళ్ళంటే ఏంఅనుకున్నవ్! వెయ్యేళ్ళ పంట! తర్వాత అఘోరిస్తాం! చూడరాదు మురిసి మురిసి విన్ను చేసుగుంటె నేను పడ్తున్న తిప్పలూ - మొగుడూ మొద్దులూ లేక పోయినా బాగుండేది వద్దంటే విన్నారు గాదు పెద్ద సచ్చినోళ్లు! ధనమ్మ గొంతు ఏడ్పుస్థాయికి వచ్చేసింది. ఇంతలో లామాలావు ఆ గదిలోకి వచ్చేశాడు "మాంగాలు! మీకు డమస్కాలం! ఎల్లాగైడ మీ పిల్లడిచ్చి పెళ్ళిచేసి య్యండి! డాకు యింక పెళ్ళికాదడి మాడాడ్డ చెప్పాడు మలే! మలే! మీ అమ్మాయిని కడుక్కోండి!" అన్నాడు ప్రాధేయపడుతూ!

"ఇదేమిటి! మీనాన్న అమ్మేరీ?

మడే మాడాడ్డ అమ్మాముందు మాత్తాలు కోడి. యిప్పుడు పోత్తాల్తుండాలు! డాడ్డ నెత్తిన ఆమ్మేమో మొత్తింది! అక్కలున్నాయి!

"ఓరి చచ్చు వెధవా? ఇక్కడేడ్చావు! ఏడు బయటికి! అని ఆదెమ్మ అపరకాళిలా అక్కడకు వచ్చేసింది!

"బావగారూ! మరి కట్నం వ్యవహారం ఏం చేశారు?" అన్నాడు వరాహం.

"మీ సంబంధం మాకు నచ్చలేదు! అంచేత యింకో సంబంధం వెదుక్కోండి

"వచ్చలేదూ? ఎందుకు నచ్చలేదూ? అంట, మా అబ్బాయికేం రాజాదొర! ఆరిపీ అదీ ఇండియా ప్రెసిడెంటుకున్నాయా? పోనీ మీ అమ్మాయేం తెలివి గలదా? అందం గలదా?" ఆదెమ్మ బారలు తీస్తూ ముందుకు వచ్చేసింది.

దాంతో ధనమ్మలోంచి స్త్రీత్వం బయటికి వచ్చేసింది.

ఏం! మా అమ్మాయి కేవీ! అంట! నిక్షేపంగావుంది. ఏం! నీకుమల్లే కన్ను వంకరా! ముక్కు వంకరా!

"పళ్ళు రాలగొడ్తానావ్! నన్నంటే! ఏమనుకునావో. నా పేరు చెబితే నాలు గూళ్ళ హడలిపోతై-ఏమనుకున్నావ్!"

"నీకేం తెలుసే నా సంగతి ధనమ్మ అంటే మా వారి దగ్గర్నుంచీ యింకా పెద్ద సైజు మగాడి దాకా ఎవడైనా సరే."

గవర్రాజూ-వీరవరాహం ఆ మాటల పోట్లాటల రంగంలో ఎలాశాంతికూర్చాలో తెలీక అవాక్కుగా నిలబడ్డారు.

ధనమ్మా ఆదెమ్మలు వెనక మూడు తరాల వాళ్లూ వచ్చి నిలబడే లాగా తిట్టుకుంటూ ఏడుస్తూ-గయ్యాళి తనం వెళ్ళ బుచ్చుకొంటున్నారు.

పోచమ్మా-వెనకటయ్యా-నిఖిలాండపతీ ముగ్గురూ రంగంలో ప్రవేశించారు.

"పారేయవయ్యా! రోజు కూలీ! యిదుగో అదుగో అంటూ ఐదుస్లార్ల నుంచి ఏడ్పిస్తున్నావ్" అన్నాడు నిఖిలాండపతి.

"అమ్మాయి గోర్లూ! ఇగ ఊరుకోండి! అటినల్ పోట్లాడుదారి! పంచాయితీలువద్దు. తకలీపులు వత్తాయి" అంది పోచమ్మ.

ఏసుకున్నారు అడాయి! అన్నాడు నిఖిలాండపతి.

ఆ ప్రక్కనుండి మాణిక్యాంబ, రామారావూ వచ్చేశారు.

"నమస్కాలం! డాడ్డా! అమ్మా! మేం యిద్దలం పెళ్ళి చేచుకుంటాం!" అన్నారు సినిమాలో లాగా వంగుతూ.

"పట్టవే! అచ్చింతలెయ్యి మాణెత్తినా" అంది మాణిక్యం.

దవడలు నొక్కుకుంటూ ధనమ్మా-అవ్వ అంటూ ఆదెమ్మా క్రొత్తగాకాబోయే దంపతులను మనసార దీవించి నోరార ఒకళ్ళ నొకళ్ళు తిట్టుకున్నారు. గవర్రాజూ వీర వరాహమూ అలాగే విల్చుండి పొయ్యారు.

USE ALWAYS

GLOBE INK

BEST FOR Fountain Pens

IN FIVE COLOURS

BHIDE BROTHERS
GOWLIGUDA,
HYDERABAD-12 A.P.